



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 17 ఫిబ్రవరి 2026


## తమాషాలు చేస్తున్నారా..?

# పనితీరు మారదా....

- జోగిపేట ప్రభుత్వాసుపత్రి పనితీరుపై మంత్రి అసహనం...
- విధులకు హాజరుకానీ వైద్యులను సస్పెండ్ చేయండి...
- రాష్ట్ర కమీషనర్‌కు మంత్రి ఫోన్‌లో ఆదేశాలు...
- ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహ...



**అందోల్ మేజర్ న్యూస్ :**

జోగిపేట ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పనితీరుపై మంత్రిఆసహనం వ్యక్తం చేశారు. తమాషాలు చేస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల తీరు..సిబ్బంది పనితీరు ఇక మారాదా...విధుల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారా అంటూ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం జోగిపేటలోని వంద పడకల ప్రభుత్వాసుపత్రిని

మిగతా 2 లో..






## అక్రమ నిర్మాణాలపై

# అధికారులు నిశ్శబ్దం?

### నోటీసులకే పరిమితం చర్యలు శూన్యం

**కొండాపూర్ మేజర్ న్యూస్**



కొండాపూర్ మండల పరిధిలోని మునిదేవునిపల్లి, మహ్మదాపూర్, కోనాపూర్, మల్కాపూర్, మల్లేపల్లి,

మిగతా 2 లో..

## ఆకస్మికంగా తనిఖీ చేసిన. జిల్లా కలెక్టర్

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



మిగతా 2 లో..

## ప్రజల మనసులు గెలిచిన కాంగ్రెస్....

4లో..

## కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అమీన్ పూర్ మాజీ చైర్మన్ దంపతులు....

4లో..

# తమాషాలు చేస్తున్నారా..?

# పనితీరు మారదా...

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అసుపత్రిలో సిబ్బంది హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. ప్రస్తుతం అసుపత్రిలో ఎంత మంది ఉన్నారు..?వారంతా ఎక్కడ అంటూ విధుల్లో ఉన్న డాక్టర్ సతీష్ గౌడ్ ప్రశ్నించారు. అసుపత్రి సూపరిండెంట్ సెలవుల్లో ఉన్నారని చెప్పగా, ఆర్ఎంవో అశోక్ ఎక్కడున్నారు...ఎందుకు రాలేదంటూ నిలదీశారు. వంద పడకల అసుపత్రిలో డాక్టర్ ఒక్కరే ఉంటారా? మిగతా వారు ఎందుకింత నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆసహనం వ్యక్తం చేశారు. అసుపత్రిలోని అవుట్, ఇన్ పెషంట్‌ల వివరాలు, రక్త పరీక్షలు, ఇతరత్రా సేవలపై ఆరా తీశారు. అసుపత్రిలో మందుల కొరత ఏమైనా ఉందా...ఇంకా ఏమైనా సమస్యలున్నాయా...అంటూ డాక్టర్‌ను అడగగా, అలాంటిదేమి లేదంటూ ఆయన బదులిచ్చారు.



**తమాషా చేస్తున్నారా:**

జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల పనితీరుపై మంత్రి దామోదర్ వైద్య విధాన పరిషత్ కమీషనర్‌కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను జోగిపేట అసుపత్రిలోనే ఉన్నా...ఇంత పెద్ద అసుపత్రిలో ఒక్కరే డాక్టర్ ఉంటారా? ఎన్నిసార్లు చెప్పినా వైద్యుల తీరు మారదా..? తమాషాలు చేస్తున్నారా అంటూ ఆగ్రహించారు. అసుపత్రిలో పనిచేయడం ఇష్టంలేని వాళ్లను తొలగించి... వేరే డాక్టర్‌లను వెంటనే నియమించాలి. విధులకు హాజరుకానీ వైద్యులను విచారించి వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశించారు.

**విచారించి నివేదికను ఇవ్వండి:**

జోగిపేట ప్రభుత్వాసుపత్రి నిర్వహణపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డీసీహెచ్‌ఎస్‌కు ఫోన్ చేసి మంత్రి ఆదేశించారు. తనిఖీ చేస్తున్న సందర్భంలో వైద్యులు గైరాజరుకావడంపై మంత్రి డీసీహెచ్‌ఎస్‌కు ఫోన్ చేశారు. అసుపత్రిలో విధుల నిర్వహణ సక్రమంగా లేదని, డాక్టర్ ఒక్కరే విధులను నిర్వరిస్తున్నారని వివరించారు. మంగళవారం అసుపత్రిని తనిఖీ చేసి విచారణ చేపట్టి పూర్తి నివేదికను ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

# అక్రమ నిర్మాణాలపై

# అధికారులు నిశ్శబ్దం?

(మొదటి పేజీ తరువాయి..)

మాచేపల్లి, గంగారం గ్రామాల రెవెన్యూ శివారుల్లో గత కొన్ని సంవత్సరాలుగా అనుమతులకు మించి వెంచర్లు ఏర్పాటు అవుతున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గేటెడ్ కమ్యూనిటీల పేరుతో ప్రహరీ గోడలు, భారీ గేట్లు ఏర్పాటు చేసి చుట్టుపక్కల వ్యవసాయ భూములకు వెళ్లే దారులను మూసివేస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

**రైతులకు దారి లేకుండా ప్రహరీ గోడలు**

నక్ష బాటలు, నీటిపారుదల కాలువలు పూడ్చివేత వెంచర్ నిర్వాహకులు నక్ష బాటలను, నీటిపారుదల కాలువలను పూడ్చివేసి నిర్మాణాలు చేపట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఎఫ్‌టీఎల్ పరిధిలో రోడ్లు, భవనాలు నిర్మించారని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల వర్షాకాలంలో నీటి ప్రవాహం అడ్డంకులు ఏర్పడి పంటలకు నష్టం వాటిల్లిన సందర్భాలు కూడా ఉన్నాయని రైతులు వాపోతున్నారు.

**కలెక్టర్ ఆదేశాలు అమలు శూన్యం?**

ఆరు నెలల క్రితం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, రెవెన్యూ, గ్రామపంచాయతీ, డిటిసిపి అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. జనవరి 20న డిటిసిపి జిల్లా అధికారి, మండల రెవెన్యూ, పంచాయతీ అధికారులు కలిసి పలు వెంచర్లను పరిశీలించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని సూచించినప్పటికీ, ఇప్పటివరకు అమలు కాలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**అనుమతులకు మించి నిర్మాణాలు**

ప్రారంభ దశలోనే చర్యలు తీసుకుంటే సమస్యలు తీరేవిప్రారంభ అనుమతులకు మించి నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు నోటీసులకే పరిమితం అవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిర్మాణాలు పూర్తయ్యాక చర్యలు తీసుకోవడం కంటే, ప్రారంభ దశలోనే కఠిన చర్యలు తీసుకుంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని నిపుణులు సూచిస్తున్నారు.

**జిల్లా అధికారులను లెక్క చేయడంలేదా?**

మునిదేవునిపల్లి గ్రామ శివారులోని రైజింగ్ మెక్ డోన్స్ హెల్మెట్స్ వెంచర్ నిర్వాహకులు చుట్టూ రోడ్లు వదలకుండా వ్యవహరిస్తున్నారని, గ్రామపంచాయతీ నోటీసులు జారీ చేసినా మార్పు లేదని సమాచారం. అధికారుల ఆదేశాలు అమలు కాకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది.

**వర్షాకాలంలో పెరుగుతున్న సమస్యలు**

కాలువలు, కుంటలు పూడ్చివేతతో నీటి నిల్వ కాలువలు, కుంటలు పూడ్చివేయడం వల్ల వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం, వరద ముప్పు పెరగడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. భవిష్యత్తులో మరిన్ని ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు హెచ్చరిస్తున్నారు.

**ప్రజల విజ్ఞప్తి**

అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుని, నిబంధనల ప్రకారం నిర్మాణాలు జరిగేలా చూడాలని గ్రామస్థులు, రైతులు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరిస్తున్నారు.



# ఆకస్మికంగా తనిఖీ చేసిన. జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)



జిల్లా పరిధిలోని ములుగు మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ,జూనియర్ కళాశాల ను , తునికి బొల్లారం గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సోమవారం రోజున జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అన్నం, ఆలుగడ్డ, పప్పు, సాంబారు, గుడ్డు, పెరుగు, నెయ్యి లను పరిశీలించారు. కూర నాణ్యత మెరుగుపరచాలని రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులతో ఆప్యాయంగా పలకరించారు. రోజు భోజనం ఎలా పెడుతున్నారు, రుచిగా ఉంటుందా అని మెనూ ప్రకారం వంట చేస్తున్నారా అని అడగ్గా బాగానే ఉందని విద్యార్థులు కలెక్టర్ కి తెలిపారు. అన్నం బాగా నమిలి తినాలని మంచి క్రమశిక్షణ అలవాట్లు అలవర్చుకోవాలనీ తెలిపారు. రోజు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని భోజనం చేసే ముందు విద్యార్థులచే ప్రార్థన గీతం ఆలపించాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.అనంతరం ములుగు మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. రోజు ఓపి ఎంత చూస్తున్నారు, సిబ్బంది సమయ వేళలు పాటిస్తున్నారా అని ఆరా తీశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.

# ఫైనల్‌కు దూసుకెళ్లిన ఎర్రవల్లి, గంగాపూర్ జట్లు

**-సర్పంచ్ గడ్డం శ్యామల ప్రవీణ్ చేతుల మీదుగా టీషర్ట అందజేత..**

**మార్కుక్ మేజర్ న్యూస్:**

-మండల కేంద్రమైన మార్కుక్‌లో జరుగుతున్న కెసిఆర్ కప్ క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. సోమవారం చేబర్తి జట్టు తో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్‌లో గంగాపూర్ జట్టు అద్భుత ప్రదర్శనతో ఫైనల్‌కు అర్హత సాధించింది.టాస్ గెలిచిన గంగాపూర్ జట్టు ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన చేబర్తి జట్టు 9 వికెట్ల నష్టానికి 95 పరుగులు మాత్రమే సాధించింది. గంగాపూర్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చేబర్తి బ్యాట్స్‌మెన్లు పెద్ద స్కోరు నమోదు చేయలేకపోయారు.96 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గంగాపూర్ జట్టు దూకుడుగా ఆడింది. కేవలం ఒక వికెట్ కోల్పోయి 8.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని చేధించి విజయం సాధించింది. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన సంజయ్ సింగ్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా గంగాపూర్ సర్పంచ్ గడ్డం శ్యామల ప్రవీణ్ ఆధ్వర్యంలో జట్టు క్రీడాకారులకు ప్రత్యేకంగా టీషర్టు అందజేశారు. యువత క్రీడల్లో రాణించాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. గంగాపూర్ యూసుఫ్ ఖాన్ పల్లి ప్రజలు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై జట్టును ప్రోత్సహించారు. ఫైనల్ మ్యాచ్‌పై నేడు జరగనుంది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్ణాకర్ రెడ్డి,సర్పంచి రాణి మల్లేశం, ఎర్రవల్లి సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి ఎర్ర వల్లి మాజీ సర్పంచ్ బాల్రాజ్,గంగాపూర్ యూసుఫ్ ఖాన్ పల్లి మాజీ సర్పంచ్ గడ్డం ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ జగదీష్ సింగ్, నాయకులు ప్రవీణ్ చారి, రాంసింగ్, పాండు, భాస్కర్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.



సూర్య
మంగళవారం 17 ఫిబ్రవరి 2026

# వైభవంగా మల్లన్నభ్రమరాంబ కేతమ్మల కల్యాణం..

## పట్టు వస్త్రాలు సమర్పించిన నీరుగంటి రాములమ్మబాలయ్య దంపతులు..

## అగ్నిగుండాలు, ఒగ్గుకథలతో భక్తి పరవశం



**మార్కుక్ మేజర్ న్యూస్:**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నరసన్నపేటచేబర్తి గ్రామాల మధ్య వెలసిన మల్లన్న దేవాలయంలో వార్షికోత్సవాలు వైభవంగా జరిగాయి. నరస న్నపేట గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మల్లికార్జున స్వామి భ్రమరాంబ, కేతమ్మల దివ్య వివాహ వేడుకను అత్యంత శోభాయమానంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. తెలం గాణలో గ్రామదేవతగా విశేష భక్తిని పొందిన మల్లన్న స్వామి (మల్లికార్జున స్వామి) పరమశివుడి అవతారంగా భావిస్తారు. యాదవ సమాజానికి ఆరాధ్యదైవంగా నిలిచిన మల్లన్నకు జాతరలు, కల్యాణోత్సవాలు ప్రత్యేకంగా నిర్వహించడం ఆనవాయితీ. స్వామివారి కల్యాణాన్ని దర్శించుకుంటే కుటుంబ సౌఖ్యం, పంటల సమృద్ధి కలుగుతాయని భక్తుల విశ్వాసం. వివాహ వేడుకలో నీరుగంటి రాములమ్మబాలయ్య దంపతులు మల్లన్న దంపతులకు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సంప్రదాయబద్ధంగా అగ్నిగుండాలు తొక్కే కార్యక్రమం భక్తి వాతావరణంలో నిర్వహించారు. ఒగ్గుకథ పూజారి మామిండ్ల యాదగిరి ఆధ్వర్యంలో మల్లన్న చరిత్రను వివరిస్తూ నిర్వహించిన ఒగ్గుకథ భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవాలకు హాజరైన భక్తులకు భూకల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్ర, గ్రామ సర్పంచ్ బాల్ నర్సయ్య, ఉపసర్పంచ్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్ మాధవి రాజిరెడ్డి, వార్డు సభ్యులు మహిపాల్ రెడ్డి, లలిత సాయిలు, యాదవ సంఘం నాయకులు నర్సింలు, మల్లేశం, వెంకటేష్, పర్వతాలు, కనకయ్య, బాలయ్య, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పాలకవర్గం గ్రామస్తుల సహకారంతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి నిర్వాహకులు తెలిపారు.



# కష్ట కాలంలో అండగా నిలబడ్డారు..

## దుబ్బాక ప్రజల ఋణం తీర్చుకోలేనిది...

## మున్సిపల్ పాలకవర్గం కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి..

**దుబ్బాక మేజర్ న్యూస్...**
అధికారంలో లేకున్నా కష్ట కాలంలో దుబ్బాక పట్టణ ప్రజలు మున్సిపోల్స్ లో బి ఆర్ ఎస్ పార్టీకి అండగా నిలిచారని వారి ఋణం తీర్చుకోలేనిదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. దుబ్బాక మున్సిపాలిటీలో బీ ఆర్ ఎస్ పార్టీకి చెందిన చైర్మన్ గా శ్రీ రాం సంగీత రవీందర్ వైస్ చైర్మన్ గా అస సులోచన స్వామిలు పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారితో పాటు వార్డు కౌన్సిలర్ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దుబ్బాక ఎన్నికల్లో విజయానికి సహకారం అందించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీశ్ రావు వార్డు ఇంచార్జిలకు ఓటర్లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలో లేకున్నా కెసిఆర్ చేసిన పనులు ప్రజల గుండెల్లో నిలిచి పోయాయాని మున్సిపోల్స్ లో నిరూపించడం జరిగిందన్నారు. ఎన్నికలుఅయి పోయాయనిరాజకీయాలు పక్కన పెట్టి దుబ్బాక పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. తమకు చైర్మన్ వైస్ చైర్మన్ గా అవకాశం కల్పించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి కౌన్సిలర్లకు ఓటర్లకు శ్రీ రాం సంగీత రవీందర్ అస సులోచన స్వామిలు కృతజ్ఞతలు తెలిపారు. దుబ్బాక పట్టణాభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



# దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గా వైస్ చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం

## రెవెన్యూ డివిజనల్ అధికారి సదానందం..

## చైర్ పర్సన్ గా శ్రీరాం సంగీత. వైస్ చైర్ పర్సన్ గా అస సులోచన...

**దుబ్బాక మేజర్ న్యూస్...**
దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో హోరాహోరీగా జరిగిన పోటీలో గెలుపొందిన అభ్యర్థులతో సోమవారం రోజున దుబ్బాక మునిసిపల్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించిన సిద్దిపేట రెవెన్యూ డివిజనల్ అధికారి సదానందం. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుబ్బాక మున్సిపాలిటీలో 20 వార్డులున్నాయి. టిఆర్ఎస్ పార్టీ తరపున 11 మంది కౌన్సిలర్ సభ్యులు గెలుపొందగా కాంగ్రెస్ పార్టీ తరపున నలుగురు కౌన్సిలర్ సభ్యులు గెలుపొందారు. బిజెపి పార్టీ తరపున ఇద్దరు కౌన్సిలర్ సభ్యులు గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థులుగా ముగ్గురు కౌన్సిలర్ సభ్యులు గెలుపొందారు. మొత్తం వార్డుల సంఖ్య 20 కాగా చైర్ పర్సన్ పోటీలో ఇద్దరు సభ్యులు పోటీలో ఉండగా టిఆర్ఎస్ పార్టీ 11 మంది సభ్యులు స్వతంత్ర అభ్యర్థులు ముగ్గురు సభ్యులు టిఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారి సంఖ్య 14 కు చేరింది అఫీషియల్ అభ్యర్థిగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి కావడంతో ఆ సంఖ్య 15 కు చేరినది. మునిసిపల్ చైర్ పర్సన్ పోటీలో ఇద్దరు అభ్యర్థులు ఉండగా టిఆర్ఎస్ అభ్యర్థి శ్రీరామ్ సంగీత రవీందర్ లకు 14 మంది సపోర్ట్ చేయగా సమీప ప్రత్యర్థి చైర్ పర్సన్ బండి శ్రీలేఖ రాజు లకు నలుగురు. అభ్యర్థులు సపోర్ట్ చేశారు. ఈ విధమైన మెజార్టీతో శ్రీరామ్ సంగీత రవీందర్ దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గా వైస్ చైర్ పర్సన్ గా. అస సులోచన స్వామి ఎంపికైనట్లు రెవెన్యూ డివిజనల్ అధికారి సదానందం తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కే రమేష్ కుమార్ దుబ్బాక తాసిల్దార్ సంజీవ్ కుమార్ తదితర అధికారులతో పాటు కౌన్సిలర్ సభ్యులు సీఐ రాజేష్ ఎస్సైలు దుబ్బాక ఎస్ ఐ కీర్తి రాజు మీరు దొడ్డి ఎస్ఐ సమత భూంపల్లి ఎస్ ఐ హరీష్ గౌడ్. తో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన శ్రీరామ్ సంగీత రవీందర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు దుబ్బాక ప్రజలకు సేవ చేస్తానని శక్తి వంచన లేకుండా మునిసిపల్ అభివృద్ధికి పాటుపడతానని పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కారం చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు.








# కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న అమీన్ పూర్ మాజీ చైర్మన్ దంపతులు....



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అమీన్ పూర్ జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గా భవాని మాత సహిత శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ... శివపార్వతుల కళ్యాణం వేద పండితుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించాం అని తెలిపారు. భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవం తిలకించాం అని తెలిపారు. అమీన్ పూర్ జిహెచ్ఎంసి ప్రాంతీయ ప్రజల సుఖ సంతోషాల, సుఖశాంతుల కోసం పూజలు నిర్వహించమని తెలిపారు. ఆలయ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు. అనంతరం భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ రెడ్డి, కృష్ణ, యాదగిరి, మాణిక్ రెడ్డి, నర్సింలు, నల్ల మాధవరెడ్డి, శ్రీనివాస్, తుమ్మల ప్రతాపరెడ్డి, రూశ్వంత్ రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనసులు గెలిచిన కాంగ్రెస్....

**అధికార దోస్తీ... అవకాశాలు దూరమవుతున్న బీసీలు...**

**బీసీ బిడ్డల ఎదుగుదలకు రాజకీయ అడ్డంకులు...**

**గతంలో గెంటివేత... ఇప్పుడు గట్టి మద్దతు...**

**అభివృద్ధి యోధులకు నీలం మధు సత్కారం...**



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో నైతిక విజయం కాంగ్రెస్ పార్టీ దే నని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్నిక అనంతరం సోమవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. బీసీ బిడ్డ ఎదుగుదలను ఓర్చుకోలేక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి , ఎంపీ రఘునందన్ రావు కుమ్మక్కు రాజకీయాలకు తెర లేపారని ఆయన ఆరోపించారు. ప్రజల మద్దతు కాంగ్రెస్ దే నని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్,బిజెపి కుమ్మక్కై, రాజకీయలు చేశారు అని ఆయన ఆరోపించారు.

రాజకీయ లాభాల కోసం సూత్రాలను పక్కన పెట్టారన్న విమర్శ. ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీశాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రజా తీర్పు కాంగ్రెస్ కె అనుకూలమని విశ్వాసం వ్యక్తం చేశారు. నైతిక బలం కాంగ్రెస్ వైపే ఉందని ఆయన పేర్కొన్నారు. చైర్మన్ సీటు చేజారినంత మాత్రాన కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడవద్దని ఆయన తెలిపారు. రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉందని ప్రభుత్వ సహకారంతో ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను సాధించుకుందామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్క కార్యకర్తలకు నా అభినందనలు,13 మంది కౌన్సిలర్లను ఘనంగా సన్మానించి, వారి పోరాటానికి ఐక్యమత్యానికి నా అభినందనలు, తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ కైవసం.

## మున్సిపల్ చైర్మన్ గా ముస్త్యాల అరుణ -వైస్ చైర్మన్ గా మేడిశెట్టి ఉమ

**చేర్యాల /మేజర్ న్యూస్ ....**

చేర్యాల మున్సిపాలిటీలో ఈ నెల 13 న జరిగిన ఎన్నికల ఫలితాల్లో 12 వార్డులకు గాను 7 వార్డులు బిఆర్ఎస్ పార్టీ,5 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న విషయం విదితమే కాగా సోమవారం నాడు ఎన్నికల ప్రక్రియలో భాగంగా పాత ప్రభుత్వ ఆసుపత్రి లో చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ఏర్పాటు చేశారు.



ఫలితాల వెల్లడి తర్వాత గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ కౌన్సిలర్లు వేరువేరుగా క్యాంపులకు బయలుదేరి వెళ్లారు. తిరిగి సోమవారం ఉదయం క్యాంపు నుంచి తిరిగి వచ్చి నేరుగా మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక సమావేశంలో పాల్గొన్నారు.గెలుపొందిన12 మంది మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం చేసిన అనంతరం చైర్మన్,వైస్ ఛైర్మన్ లను ఎన్నుకున్నారు.మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది.మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో 6 వ వార్డు నుండి కౌన్సిలర్ గా గెలుపొందిన ముస్త్యాల అరుణ బాలనర్సయ్య ను ఛైర్మన్ గా ,10 వార్డు నుండి గెలుపొందిన మేడిశెట్టి ఉమ శ్రీధర్ ను వైస్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# స్మశాన వాటిక కబ్జా ఆరోపణలు

## తాసిల్దార్ అశోక్‌కు గౌడ సంఘం ఫిర్యాదు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మల్కాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు సోమవారం తాసిల్దార్ అశోక్‌ను కలిసి స్మశాన వాటిక భూమి కబ్జా జరిగిందని ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 101/2లో ఉన్న రెండు ఎకరాల భూమిలో ఒక ఎకరం గౌడ సంఘానికి, మరో ఎకరం పద్మశాలి సంఘానికి కేటాయించబడిందని తెలిపారు.

వెంచర్ నిర్మాణం పేరుతో ఆక్రమణ?

ప్రకాశ్ గ్రూప్ ఆధ్వర్యంలో "అగర్వాల్ ఎలైట్ విస్టా ప్లాట్స్ అండ్ హోమ్స్ ఎట్ మల్కాపూర్" పేరుతో వెంచర్ ఏర్పాటు చేసి, స్మశాన వాటిక స్థలాన్ని తొలగించి 40 ఫీట్ల మట్టి రోడ్డుతో పాటు ప్రహరీ గోడ నిర్మించారని ఆరోపించారు.

డంపింగ్ యార్డ్ తొలగింపు

గ్రామ అవసరాల కోసం స్మశాన వాటిక స్థలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన డంపింగ్ యార్డును కూడా తొలగించారని నాయకులు పేర్కొన్నారు.

సమగ్ర విచారణకు డిమాండ్

ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని గౌడ సంఘం నాయకులు తాసిల్దార్‌ను కోరారు.



# రక్తదాన శిబిరం

**అందోల్ మేజర్ న్యూస్ :**

అందోలు మండల పరిధిలోని కన్సాన్‌పల్లి గ్రామంలో సోమవారం జోగిపేట లయన్స్‌క్లబ్, గ్రామ నాయకులు ధీరజ్ రెడ్డి సహకారంతో ఉచిత రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుమారుగా 50 మంది రక్తదానం చేశారు. రక్తదానానికి సంబందించిన సర్టిఫకేట్లను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ కేంద్రం నిర్వహకులు అందజేశారు. కార్యక్రమంలో జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఎం. జగన్ మోహన్ రెడ్డి, లయన్స్‌క్లబ్ అద్యక్షుడు రవిశేఖర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ పిఆర్‌ఓ డాక్టర్ కే. అనంతరెడ్డి, సభ్యులు మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు మాణిక్‌రెడ్డి, వెంకటేశం, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు గజేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మధవరెడ్డి, శివచందర్, గొల్లకుర్మ సంఘం జిల్లా నాయకులు సంగమేశ్వర్, బిఆర్ఎస్ నాయకులు దేవునూరి క్రిష్ణ,వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, కాల్వమీది ప్రభు, వని సంగమేశ్వర్, ప్రకాశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కుస్నూర్ గ్రామంలోని పార్వతీపరమేశ్వరుల దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా సాగింది. కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్,గ్రామస్తుడు శేఖర్ పాటిల్ మంగళవాయిద్యాలతో దేవస్థానం నుండి కళ్యాణ మండపంకు ఆదిదేవుళ్ళను తీసుకువచ్చి మండపంలో అర్చకుల వేద మంత్రాలతో గణపతి పూజ,మంగళగౌరీ పూజ చేసి కళ్యాణ ప్రక్రియ గావించి మాంగళ్య కృతువు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతీపరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం ను వీక్షించారు.

## ప్రశాంతంగా సంగారెడ్డి మున్సిపల్

# ప్రత్యేక సమావేశాలు .

**తొమ్మిది మున్సిపాలిటీల చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక పూర్తి .**

**సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించిన అధీకృత అధికారులు.**

**జహీరాబాద్, ఇంద్రేశం చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నిక రేపటికి వాయిదా.**

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లాలోని 11 మున్సిపాలిటీలకు ప్రత్యేక సమావేశాలు ప్రశాంతంగా ముగిశాయి. నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం,చైర్ పర్సన్ , వైస్ చైర్ పర్సన్ ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ప్రత్యేక సమావేశాలకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య మార్గ నిర్దేశంలో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.సంగారెడ్డి మున్సిపల్ ప్రత్యేక సమావేశం అదీకృత అధికారి జడ్పీ సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మేరకు ఉదయం 11 గంటలకు జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో ప్రత్యేక సమావేశాలు ప్రారంభమయ్యాయి.ఆయా పార్టీల సభ్యులు సమావేశ మందిరాలలోకి చేరుకోగా, తెలుగు అక్షరమాలను అనుసరిస్తూ వరుస క్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో అధీకృత అధికారులు ముందుగా ప్రమాణ స్వీకారం చేయించారు.ఎన్నికల ప్రక్రియ మొత్తం నిబంధనల మేరకు, పారదర్శకంగా పూర్తయ్యింది.జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, అందోల్ జోగిపేట్, కోహిర్, నారాయణఖేడ్, ఇస్నాపూర్, గుమ్మడిదల గడ్డపోతారం, జిన్నారం మున్సిపాలిటీలలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు సజావుగా పూర్తయ్యాయి. అయితే జహీరాబాద్, ఇంద్రేశం మున్సిపాలిటీలలో సరిపడా కోరం లేనందున ఆయా మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు మంగళవారానికి వాయిదా పడ్డాయి.మున్సిపల్ కమిషనర్లు, అదీకృత అధికారుల ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. ఉదయం 11 గంటలకు మొదటగా వార్డు సభ్యులుగా ఎన్నికైన సభ్యులందరికీ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు సరి పడు కోరం ఉందని నిర్ధారించుకున్న మీదట ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు.చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించి, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లను అధికారికంగా ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు.మున్సిపాలిటీ వారీగా చైర్మన్, వైస్ చైర్మన్‌ల వివరాలు:ఆందోల్- జోగిపేట్‌లి మున్సిపల్ చైర్మన్ గా సోమ్మిరెడ్డి గారి కృష్ణారెడ్డి,( కాంగ్రెస్ ),వైస్ చైర్మన్ గా ఆకుల సత్యనారాయణ( కాంగ్రెస్),గడ్డపోతారం మున్సిపాలిటీచైర్ పర్సన్ గా గద్దె సుష్మ, (బిఆర్ఎస్), వైస్ చైర్మన్ గా లక్ష్మ గోని మహేందర్ గౌడ్ (బిఆర్ఎస్),గుమ్మడిదల మున్సిపాలిటీ చైర్మన్ చిన్న పాపాని కుమార్ గౌడ్ (బిఆర్ఎస్), వైస్ చైర్ పర్సన్ గా చిమ్ముల సంధ్య(బిఆర్ఎస్),ఇస్నాపూర్ చైర్ పర్సన్ గా మోతే సుమలత (బిఆర్ఎస్) వైస్ చైర్ పర్సన్ గా పట్లోళ్ల మాధవి ( కాంగ్రెస్),జిన్నారం మున్సిపాల్ చైర్మన్ గా నక్కిర్తి యాట జనార్ధన్ ( బిఆర్ఎస్), వైస్ చైర్మన్ గా వంగెట్టి ప్రతాప్ రెడ్డి (బిజెపి),

కోహిర్ మున్సిపల్ చైర్మన్ ఎం. అశోక్ (కాంగ్రెస్), వైస్ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ హన్నన్ జావిద్ ( కాంగ్రెస్),నారాయణఖేడ్ మున్సిపాలిటీ చైర్మన్గా నగేష్ కుమార్ షట్కార్ (కాంగ్రెస్), వైస్ చైర్మన్ గా దారం శంకర్ ( కాంగ్రెస్),సదాశివపేట్ మున్సిపల్ చైర్ పర్సన్ గా మునిపల్లి అంజమ్మ( కాంగ్రెస్) వైస్ చైర్మన్ గా హెచ్. రేణుక ( కాంగ్రెస్),సంగారెడ్డి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా కూన వనిత (కాంగ్రెస్),వైస్ చైర్మన్ గా షేక్ షఫీ అహ్మద్ (కాంగ్రెస్) ఎన్నికయ్యారు. ఇంద్రేశం, జహీరాబాద్ మున్సిపాలిటీలలో కోరం లేకపోవడంతో ఎన్నిక రేపటికి(17.02.2026) వాయిదా పడింది.చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికను పురస్కరించుకొని అన్ని మున్సిపల్ కార్యాలయాల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఖేడ్ మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**





నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కౌన్సిలర్లు మరియు చైర్ పర్సన్ గా నగేష్ కుమార్ శేట్కర్ వైస్ చైర్ పర్సన్ గా దారం శంకర్ సెట్ ప్రమాణ స్వీకారం ప్రియతమ నేత నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సమక్షంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ ముందుగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు శు భాకాంక్షలు ఎమ్మెల్యే తెలియజేశారు ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద ఎత్తున మెజార్టీ ఇచ్చి గెలిపించినందుకు నారాయణఖేడ్ పట్టణాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి చూపిస్తామని రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు అనంతరం పెద్ద ఎత్తున ర్యాలీతో బయలుదేరి విజయం సాధించిన అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గజమాలతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ తదితర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

## అందోలుజోగిపేట మున్సిపాలిటీ కౌన్సిల్ సభ్యుల ప్రమాణస్వీకారం...

**చైర్మన్‌గా ఎస్.కృష్ణారెడ్డి...వైస్ చైర్మన్‌గా ఆకుల చిట్టిబాబు...**

**సభ్యులకు అభినందనలు తెలిపిన మంత్రి దామోదర్...**



**అందోల్ మేజర్ న్యూస్ :**

అందోల్‌జోగిపేట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సభ్యులు కొలువుదీరారు. చైర్మెన్‌గా ఎస్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్‌గా ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు)లు ఎకగ్రీవంగా ఎన్నికైయ్యారు. నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్‌లుగా గెలుపొందిన సభ్యులను సోమవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పాటు కౌన్సిలర్‌ల ప్రమాణ స్వీకారోత్సవం జిల్లా సివిల్ సప్లయ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్ సమక్షంలో జరిగింది. అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులుండగా, ఇందులో 17 వార్డుల్లో కాంగ్రెస్, మూడు వార్డులను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. చైర్మన్, వైస్ ఎచెర్మన్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ మేజార్టీ స్థానాలను గెలుచుకొవడంతో చైర్మన్, ఎగిఅందోలుజోగిపేట మున్సిపాలిటీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్‌లను ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపాలిటీలో 20 వార్డుల్లో గెలుపొందిన అభ్యర్థులను ముందుగా కౌన్సిలర్‌లుగా జిల్లా సివిల్ సప్లయ్ అధికారి అంబదాస్ రాజేశ్వర్ ప్రమాణ స్వీకారం చేయించారు. 1వ వార్డు అరుణ్ కుమార్, 2వ వార్డు కొశికె రాజశేఖర్, 3వ వార్డు మర అరుణ కుమారి, 4వ వార్డు తిరుమల కల్పన, 5వ వార్డు కొత్తగొల్ల మాధవి, 6వ వార్డు రాచకొండ జ్యోతి ప్రదీప్‌గౌడ్, 7వ వార్డు తొట్ల రామకృష్ణ, 8వ వార్డు నాగ రత్నంగౌడ్, 9వ వార్డు హెచ్.శోభారాణి నారాయణగౌడ్, 10వ వార్డు పి. రేఖా ప్రవీణ్, 11వ వార్డు జీ.కల్పన నాగరాజ్, 12వ వార్డు కొరబోయిన సరస్వతి, 13వ వార్డు పి.శివశేఖర్, 14వ వార్డు పి.ఉర్మిళ దుర్గయ్య, 15వ వార్డు ఆకుల సత్యనారాయణ చిట్టిబాబు, 16వ వార్డు పి.శ్రీనివాస్, 17వ వార్డు నేనావత్ మేఘరాణి, 18వ వార్డు బేగరి శశిరేఖ అనిల్, 19వ వార్డు అల్లె మంజుల శ్రీకాంత్, 20వ వార్డు సోమిరెడ్డి గారి కష్ణారెడ్డి కౌన్సిలర్‌లుగా గెలుపొందారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు. చైర్మన్‌గా 20వ వార్డు కౌన్సిలర్ ఎస్.కృష్ణారెడ్డి పేరును 7వ వార్డు కౌన్సిలర్ తొట్ల రామకృష్ణ ప్రతిపాదించగా, 10వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల రేఖా ప్రవీణ్ ఆమోదించారు. వైస్ చైర్మన్‌గా 15వ వార్డు కౌన్సిలర్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) పేరును 2వ వార్డు కౌన్సిలర్ కొశికే రాజశేఖర్ ప్రతిపాదించగా, 16వ వార్డు కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ ఆమోదించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లకు పోటీ ఎవ్వరూ లేకపోవడంతో ఏకగ్రీవంగా చైర్మన్, వైఎస్ చైర్మన్‌ల ఎన్నిక ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. అనంతరం వీరిచేత ప్రమాణస్వీకారం చేయించారు.

**అభినందనలు తెలిపిన మంత్రి దామోదర్:**

అందోలుజోగిపేట మున్సిపాలిటీలో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ సభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహను కలిశారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లతో పాటు కొత్త పాలకవర్గ సభ్యులకు మంత్రి అభినందనలను తెలియజేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీనిచ్చారు. పార్టీలకు అతీతంగా మన ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. కొత్తగా గెలుపొందిన సభ్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలను అందించాలని, ఆయా వార్డుల్లో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకేళ్లి, అర్హులైన వారందరికి అందేలా చూడాల్సిన బాధ్యత మీపైన ఉందన్నారు. అనంతరం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు కొత్త పాలకవర్గ సభ్యులకు శు భాకాంక్షలను తెలియజేశారు.

## ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు

# సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తా

**- ఆరు మినీ వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన...**

**- సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి.....**



రామాయంపేట, మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం లోని ఆర్ వెంకటాపూర్ గ్రామంలో మినీ వాటర్ ట్యాంకు ల నిర్మాణానికి ఆ గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని రామాలయం ముందు,ఎస్సీ కాలనీ,ఎస్సీ స్మశాన వాటిక ముందు,మాల వాడకు, హిందూ స్మశానవాటిక,పిట్టల వాడలో మీని వాటర్ ట్యాంక్ లను నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానని తెలిపారు. రాజకీయాలకు తాను కొత్తగా వచ్చినా, అభివృద్ధి విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు తాను గ్రామ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటివి దశల వారిగా పూర్తి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. అందరూ బాగుండాలి... గ్రామ సంక్షేమానికి అందరూ సూచనలు ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో ఐదు ప్రాంతాల్లో మినీ వాటర్ ట్యాంకులను కట్టిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి నీ కొంతమంది కావాలని అడ్డుకుంటే వారిని గ్రామ ప్రజలు చూసుకుంటారని తెలిపారు. జిల్లాలో నే ఆర్ వెంకటాపూర్ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా తీర్చి దిద్దడానికి తాను శాశ్వత కృషి చేస్తున్నట్లు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని వెంకు ఉమా సంజీవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనురాధ నరేష్, వార్డ్ సభ్యులు గట్టయ్య, స్వామి, ఎల్లం ,నాగరాణి గ్రామస్తులు సంజీవరెడ్డి,సీద్దరాం రెడ్డి ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా మారిన ఏడుపాయల



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జనసంద్రంగా మారింది మారింది. రాష్ట్రం నలువైపులా నుండి భక్తులు లక్షల సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు మన రాష్ట్రం కాకుండా కర్ణాటక మహారాష్ట్ర రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి భక్తులు బోనాలు భారీగా తీశారు.

ఘనంగా బండ్ల ఊరేగింపు

ఏడుపాయల వనదుర్గామాత మహాశివరాత్రిని పురస్కరించుకొని మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా జాతర నిర్వహించే సంగతి తెలిసిందే. ఇట్టి జాతరలో రెండవ రోజైన సోమవారం ఎడ్ల బండ్ల ప్రదర్శన ఘనంగా జరుగుతుంది. జాతరలో పాపన్నపేట సంస్థానాధీశుల జోడేడ్ల బండి మొదటగా నడవగా వాటిని అనుసరిస్తూ మిగతా బండ్లు జాతరలో ముందుకు సాగాయి. అయితే సోమవారం ఉదయాన్నే పాపన్నపేట గ్రామస్తులు ఘనంగా ఊరేగింపు నిర్వహించి జాతర మహోత్సవానికి జోడెడ్ల బండిని సాగనంపారు. సాయంత్రానికి ఏడుపాయలకు చేరుకున్న సంస్థానాదిశుల బండికి ఈవో వీరేశం, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జోడెడ్ల బండ్ల ఊరేగింపును అట్టహాసంగా నిర్వహిస్తారు. బండ్ల ముందు డప్పు చప్పుల్ల మధ్య యువకులు నృత్యాలు చేస్తూ సందడి చేస్తారు.



## ఘనంగా దుర్గ భవాని జాతర ఉత్సవాలు

**- బండ్ల ఊరేగింపులో పాల్గొన్న శ్రావణ్ కుమార్ విజయ్ యాదవ్**



నర్సాపూర్ సూర్యా మెజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామంలో శ్రీ దుర్గా భవాని జాతర ఉత్సవాలలో భాగంగా సోమవారం బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రావణ్ కుమార్, విజయ్ యాదవ్ ఆధ్వర్యంలో జాతర బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్ రాజ్, బిక్షపతి గౌడ్, వీరయ్య, సందీప్, నరేష్, శ్రీకాంత్, సత్యనారాయణ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## దుర్గామాత ఉత్సవాల్లో ఘనంగా బండ్ల ఊరేగింపు



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఘనంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆ గ్రామ సర్పంచ్ గుండె శివకుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో ప్రతి సంవత్సరం శ్రీ దుర్గా మాత ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గా మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ మేరకు బండ్ల ఊరేగింపును ఘనంగా నిర్వహించామన్నారు అంతేగాక మంగళవారం పాచిపండ్లు, బుధవారం రథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ జాతర ఉత్సవాలకు గ్రామం తో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ సమావేశం



కొల్చారం సూర్య మేజర్ న్యూస్. మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ మొదటి సమావేశం వరిగుంతం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఎక్కడ ప్రతిష్టించాలి ప్రభుత్వ పర్మిషన్లు విగ్రహ రూపకల్పన శిల్పి ఎంపిక విరాళాలు సేకరించే విధానం మరియు పారదర్శకతపై చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ కమిటీ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందని తెలిపారు.

# కూలీల హక్కులను హరిస్తున్న కేంద్రం

- బిల్లు రద్దు కై ఉద్యమిస్తూనే,చట్టాన్ని రక్షించుకోవాలి!.
- కూలీల గొంతు నొక్కేందుకే విబీ గ్రామ్ జీ బిల్లు!.
- డి బిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ పిలుపు



రామాయంపేట మేజర్ న్యూస్ : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ కూలీల హక్కులను హరిస్తుందని, కూలీల గొంతును నొక్కేందుకే వీబీ గ్రామ్ జీ బిల్లు 2025 ను తీసుకువస్తుందని,బిల్లు రద్దుకై ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా ఉద్యమించి,ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకోవాలని డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు కూలీలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు నిజాంపేట మండలం రాశీపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనుచేస్తున్న కూలీలను కలిసి చట్టానికి జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్ మాట్లాడుతూ కేంద్రములో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ చట్టాన్ని అడుగడుగున ఉల్లంఘిస్తూ కూలీల హక్కులను పూర్తిగా తీసివేస్తూ పనికి దూరం చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఉపాధి హామీ చట్టాన్ని యదవిధంగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో వామపక్షాలు, సామాజిక శక్తుల తీవ్రమైన ఒత్తిడితో వచ్చిన యంజి ఎన్ అర్ ఇజిఎను తీసివేసేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని అన్నారు.కూలీలకు పని హక్కులను కల్పించిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి విబి గ్రామ్ జి బిల్లు 2025 పేరుతో కేంద్ర ప్రభుత్వం ముందుకు రాబోతుందన్నారు.దేశంలో రైతాంగ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా దేశంలోని రైతాంగం ఐక్య పోరాటం చేసి నల్ల చట్టాలను రద్దు చేసుకున్నారన్నారు. నాటి రైతుల స్ఫూర్తితో కూలీలు పోరాటం చేసి ఉపాధి హామీ పని హక్కులను రక్షించుకొవాలన్నారు. దేశ వ్యాప్తంగా 33 కోట్ల కూలీల హక్కులను కాల రాస్తున్న బిజెపికి వ్యతిరేకంగా కూలీలు ఉద్యమించి తమ హక్కులను కాపాడుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్ పురపాలక సంఘం చైర్మన్‌గా మాచూనూరి లక్ష్మి రాజు యాదవ్

## - వైస్ చైర్మన్ గా వనమూల బుచ్చేష్ యాదవ్

నర్సాపూర్ పురపాలక సంఘం చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడంతో నర్సాపూర్ పట్టణానికి చెందిన ఐదో వార్డు కౌన్సిలర్ మాచునూరి లక్ష్మీ రాజు యాదవ్ పురపాలక సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్ గా నర్సాపూర్ పట్టణానికి చెందిన 13 వ వార్డు కౌన్సిలర్ బిజెపి పార్టీకి చెందిన వనమూల బుచ్చెష్ యాదవ్ ను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాచినూరి లక్ష్మీ రాజు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో గెలిపించిన పట్టణ వాసులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంఢీ పట్టణ సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడు అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేస్తానని అన్నారు వైస్ చైర్మన్ వనుముల బుచ్చేష్ యాదవ్ మాట్లాడుతూ నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ పట్టణంలో ఏ ప్రతి ఒక్కరికి సమస్య వచ్చిన వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరిస్తారని



అన్నారు ఈ కార్యక్రమంలో నరసమ్మ సుధీర్ గౌడ్ ఆఫ్రిన్ రాజమణి జరీనా బేగం శ్రీకాంత్ సునీత నిరంజన్ దాస్ సరళ ఆంజనేయులు గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు . కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ..... నర్సాపూర్ లో పురపాలం సంఘం చైర్మన్ కాంగ్రెస్ పార్టీ చేసుకోవడంతో సోమవారం నాడు పురపాలక సంఘం అధ్యక్షులు



మాచునూరి లక్ష్మి రాజు యాదవ్ తో పాటు కౌన్సిలర్లను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంచార్జ ఆవుల రాజిరెడ్డి వారికి రాజు యాదవ్ నివాసం వద్ద ఘనంగా సన్మానం చేసి సంబరాలు చేశారు అనంతరం రాజు యాదవ్ నివాసం నుండి నర్సాపూర్ చౌరస్తా వద్దకు ర్యాలీగా వెళ్లి దాన సంచులు కలుస్తూ సంబరాలు చేశారు

# తండాల అభివృద్దే.. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఉపాధి హామీ నిధులతో జిపి భవన నిర్మాణం.
- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం.
- సర్పంచు మడావత్ సునీత బాబు.



రామాయంపేట మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం తండాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని సర్పంచు మడావత్ సునీత బాబు అన్నారు. మండల పరిధిలోని చౌకత్ పల్లి గ్రామంలో సోమవారం రోజున పంచాయతీ భవన నిర్మాణ పనులను ఆమె ప్రారంభించి మాట్లాడారు ఉపాధి హామీ నిధుల ద్వారా గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు మంజూరయ్యాయని, త్వరితగతిన భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రారంభించుకుంటామన్నారు. అలాగే నూతనంగా ఏర్పడ్డ తాండలో ఉన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకువెళ్లి అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శరత్, కాంట్రాక్టర్ మడావత్ బాబు, పంచాయతీ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# ఘనంగా బండ్ల ఊరేగింపు.

## - వైభవంగా ఉమా సంఘమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం.







పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : మహాశివరాత్రి సందర్భంగా కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయం చెట్టు సోమవారం బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల నుండి ఎద్దుల బండ్ల ను భక్తులు సర్వంగ సుందరంగా రంగురంగుల చీరలు రవికలు తో మామిడి కొమ్మలతో కాషాయ జెండాలతో అలంకరించి భాజా భజంత్రీలతో యువకుల నృత్యాలతో స్వామివారి ఆలయం చెట్టు ప్రతిక్షణం నిర్వహించారు.ఉదయం ఆలయంలో ఉమా సంగమేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఉదయం నుండే ఆలయ సమీపంలోని కోనేటిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీడీవో క్రాంతికుమార్. ఈవో వెంకటరాములు. ఆలయ కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరమేశ్వర్ రెడ్డి రాయిని మధుసూదన్. కోశాధికారి రాజశేఖర్ రెడ్డి ఆయా గ్రామాలకు సర్పంచ్లు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు. జాతరలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పెద్ద శంకరంపేట అల్లాదుర్గం రేగోడు ఎస్సైలు ప్రవీణ్ రెడ్డి శంకర్ పోచయ్య. ఏఎస్ఐలు సంగమేశ్వర్ చంద్రమోహన్ పోలీస్ సిబ్బంది పోలీస్ బందోబస్తు నిర్వహించారు..

# మైనార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేట పట్టణ మైనార్టీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బాయికాడి పద్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడిగా అహ్మద్ హుస్సేన్, వైస్ ప్రసిడెంట్గా ఎండీ.ముక్రమ్, జెనరల్ సెక్రటరీగా ఎండీ. ఇబ్రహీం, జాయింట్ సెక్రటరీగా నయీమ్, బుజ్జిభాయ్, ఎండీ.గోరేమియా. అష్రఫ్, ఏసుబ్, ఆమద్, నిసార్, షరీఫ్ నవాజ్, జియా, పాషా, నజీర్ ఖురేషీ, బాజిద్ ఖురేషీ, ఖలీల్, ముక్తానీ, హుస్సేన్ బాబుమియా, హుస్సేన్ ఖురీష్. ఆహ్మద్, జావిద్, ఉమర్, ముజ్జు, ఇమ్రాన్, వహీద్ లు ఎన్నికయ్యారు.

# బీరంగూడలో శివపార్వతుల దివ్య కళ్యాణం

**భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం ఘనంగా**

**ఓం నమఃశివాయ నినాదాలతో మార్మోగిన బీరంగూడ ఆలయం**

**వేలాది భక్తుల సాక్షిగా శివపార్వతుల పవిత్ర కల్యాణం**

**పుష్పవర్షం మధ్య దివ్య వివాహ వేడుకలుడ హరహర మహాదేవ్ నినాదాలు.**



**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో శివపార్వతుల కళ్యాణోత్సవం ఆలయ కమిటీ చైర్మన్ బైసా సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసింది. ఉదయం నుంచే ప్రత్యేక అభిషేకాలు, రుద్రపఠనాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం వేదమంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా స్వామివారి దివ్య కళ్యాణాన్ని నిర్వహించారు. కంఠబంధనం, తాళిబొట్టు, లజ్జాహోమం కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు "ఓం నమఃశివాయ", "హర హర మహాదేవ్" నినాదాలతో పాల్గొన్నారు. మహిళలు మంగళ హారతులు ఇచ్చి పుష్పాలు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ బైసా సుధాకర్ మాట్లాడుతూ శివపార్వతుల కళ్యాణాన్ని దర్శించడం ద్వారా భక్తులకు ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం కలుగుతాయని తెలిపారు. భక్తులకు అన్నదాన ప్రసాదం పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొన్నారు కళ్యాణోత్సవంతో ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. సాయంత్రం మహామంగళహారతితో కార్యక్రమం ముగిసింది

# పటాన్ చెరు నియోజకవర్గంలో గులాబీ గాలి

**ఐదు మున్సిపాలిటీలపై బీఆర్ఎస్ పట్టు**

**ఓటర్ల తీర్పు బీఆర్ఎస్‌కే భారీ విజయంతో ప్రత్యర్థులకు షాక్.**

**ఎమ్మెల్యే చేసిన అభివృద్ధికి మద్దతుడ గులాబీకి గెలుపు పటాన్ చెరులో క్లిన్ స్వీప్.**

**ఐదు మున్సిపాలిటీలో గులాబీ కైవసం బీఆర్ఎస్ బలాన్ని మరోసారి నిరూపించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**పట్టణాల్లో బీఆర్ఎస్ ఆధిపత్యం కొనసాగింపు భారీ మెజారిటీతో విజయం.**

**పటాన్ చెరులో బీఆర్ఎస్ హవా ఐదు మున్సిపాలిటీలపై సంపూర్ణ ఆధిపత్యం.**

**సంక్షేమం + అభివృద్ధి = బీఆర్ఎస్ విజయండ ఓటర్ల స్పష్టమైన తీర్పు.**

**గులాబీకి గ్రీన్ సిగ్నల్ పటాన్ చెరు మున్సిపాలిటీలో ఒక్కటై ఇచ్చిన తీర్పు.**





**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

పటాన్ చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఘన విజయానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వ్యూహాత్మక నాయకత్వమే ప్రధాన కారణమైంది. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటూ గులాబీ పార్టీ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకోవడంతో పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. 2023 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి మూడోసారి గెలుపొందిన కూడా మహిపాల్ రెడ్డి పరిస్థితుల కారణాలవల్ల కాంగ్రెస్ పార్టీలో చేరాల్సి వచ్చింది. ఆ పార్టీలో తనకు సముచిత స్థానం కలగలేదు అని మున్సిపల్ ఎన్నికల ముందు తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్టు కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే తెలిపారు. పటాన్ చెరు నియోజవర్గంలో ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ జెండా ఎగరేస్తామని ముక్తకంఠంతో తెలిపారు. తాను అన్నట్టుగానే ఐదు మున్సిపాలిటీలలో బిఆర్ఎస్ అభ్యర్థులు అధిక స్థానాలను కైవసం చేసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచే ప్రతి వార్డులో పర్యటిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, అభ్యర్థుల ఎంపికలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేస్తూ బూత్ స్థాయిలో ప్రచారాన్ని పటిష్టం చేశారు. పట్టణాల్లో చేపట్టిన రోడ్లు, డ్రైనేజ్, తాగునీరు, స్ట్రీట్‌లైట్లు, పార్కులు, కమ్యూనిటీ హాల్స్ వంటి అభివృద్ధి పనులు ఓటర్లను ఆకట్టుకున్నాయి. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచిందని నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీతో మద్దతు ఇచ్చారు. ఫలితాలు వెలువడిన వెంటనే కార్యకర్తలు భారీ ర్యాలీలు నిర్వహించి పటాన్ చెరు అంతటా సంబరాలు జరిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇది ప్రజల విజయండ అభివృద్ధి కొనసాగించాలని ఇచ్చిన తీర్పు. పట్టణాలను మరింత ఆధునికంగా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు. కార్యకర్తల అభిప్రాయం ప్రకారం, పటాన్ చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలం మరింత పటిష్టమైందని, రాబోయే ఎన్నికలకూ ఈ ఫలితాలు దిశానిర్దేశం చేసే అవకాశముందని చెబుతున్నారు.

# శంషోద్దీన్ పూర్ గ్రామంలో పరిశుభ్రత పనులు చేపట్టిన గ్రామ సర్పంచ్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని శంశోద్దిన్ పూర్ గ్రామంలో సోమవారం నాడు పరిశుభ్రత పనులు చురుగ్గా చేపట్టడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్ తెలిపారు గ్రామంలో పరిశుభ్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నాడు ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్తాను నిర్దేశిత ప్రదేశాలలో వెయ్యాలని సూచించారు ఈ పనుల ద్వారా గ్రామం మరింత శుభ్రంగా గ్రామ ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసిన గ్రామ సర్పంచ్ నరేష్ కుమార్

# కోరం లేక ఇంద్రేశం మున్సిపాలిటీలో చైర్మన్ ఎన్నిక వాయిదా....

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

ఇంద్రేశం మున్సిపాలిటీలో చైర్ పర్సన్ మరి వైస్ చైర్పర్సన్ ఎన్నికల నిర్వహణ కోసం ఇంద్రేశం మున్సిపాలిటీ సభ్యుల ప్రత్యేక సమావేశం కు వార్డు సభ్యులు రాకపోవడంతో, కోరం లేనందున సమావేశాన్ని రద్దు చేయడం జరిగింది. అని అన్నారు. 17 వ తారీకు రామేశ్వరం బండ వార్డు కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు.

# నాలుగు చోట్ల చైర్మన్ పదవులు కైవాసం చేసుకున్న బీఆర్ఎస్...

**నాలుగు మున్సిపాలిటీలో చైర్మన్ కుర్చీలు బిఆర్ఎస్ ఖాతాలో...**

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గం లో ఐదు పురపాలికల్లో సోమవారం నూతనంగా ఎన్నికైన సందర్భంగా ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహణ, నియమ నిబంధన ప్రకారం రాజ్యాంగ బద్ధంగా ప్రమాణ స్వీకారం చేయించారు. నాలుగు పురపాలికల్లో చైర్మన్ పదవులను సొంతం చేసుకున్న బిఆర్ఎస్ పార్టీ, ఇస్నాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్ పదవిని పొందిన మోటే సుమలత, వైస్ చైర్మన్ పదవి పొందిన పట్లోళ్ల మాధవి, జిన్నారం మున్సిపల్ పరిధిలో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థికే పట్టం, చైర్మన్ పదవిని సొంతం చేసుకున్న నక్కిర్తి యాట జనార్ధన్ ముదిరాజ్, వైస్ చైర్మన్ పదవిని సొంతం చేసుకున్న బీజేపీ నాయకులు వంగేటి ప్రతాప్ రెడ్డి. గడ్డపోతారం మున్సిపాలిటీలో చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గద్దె సుష్మ , వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్ సొంతం చేసుకున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికే చైర్మన్ పీఠం పట్టం కట్టారు. కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య పదవులను సొంతం చేసుకున్నారు. స్థానిక సంస్థలపై గులాబీ పార్టీ ఆధిపత్యం కొనసాగింపు, కౌన్సిలర్ల మద్దతుతో చైర్మన్ పదవులను కైవాసం చేసుకున్నారు. నాలుగు మున్సిపాలిటీల్లో,గెలుపొందిన మున్సిపల్ చైర్మన్ లకు వార్డు కౌన్సిలర్ సభ్యులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# తూప్రాన్ మున్సిపాలిటిపై గులాబి జెండా

## - బీజేపీ మద్దతుతో ఆసక్తికర సమీకరణాలు





తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు స్థానిక రాజకీయాలకు కొత్త దిశను చూపించాయి. చైర్మన్‌గా బీఆర్ఎస్‌కు చెందిన బొంది రజిని, వైస్ చైర్మన్‌గా కొక్కొండ సమత, ఎన్నికవడంతో అధికార పార్టీ నాయకులు అవాక్కయ్యారు. తూప్రాన్ మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు స్థానిక రాజకీయాలకు కొత్త దిశను చూపించాయి. చైర్మన్‌గా బీఆర్ఎస్‌కు చెందిన బొంది రజినీ, వైస్ చైర్మన్‌గా కొక్కొండ సమత ఎన్నికవడం బిఆర్ ఎస్ పార్టీ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించింది.మున్సిపల్ కౌన్సిల్‌లో మెజారిటీ స్థానాలు కలిగి ఉన్న భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీకి చెందిన 9 మంది కౌన్సిలర్లు కీలక పాత్ర పోషించారు. అయితే ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఊహించని మలుపులు తీసుకున్నాయి. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి మన్నె స్వామి మద్దతు తెలపడం ద్వారా స్థానికంగా కొత్త రాజకీయ సందేశం వెళ్లింది. అంతర్గత అసంతృప్తి బయటపడిన విభేదాలు ఎన్నికల ముందు వరకు బీఆర్ఎస్‌లో ఏకగ్రీవత ఉందనే భావన ఉన్నప్పటికీ, చైర్మన్ ఓటింగ్ సమయంలో కొన్ని అసంతృప్తి స్వరాలు వినిపించాయి. ముఖ్యంగా చెలిమెల కుమ్మరి ప్రియాంక వ్యవహారం చర్చనీయాంశమైంది. చైర్మన్ ఎన్నికలో ఆమె వైఖరి వేరుగా ఉండగా, వైస్ చైర్మన్ ఎన్నికలో మద్దతు తెలపడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించింది.ఇది కేవలం వ్యక్తిగత రాజకీయ వ్యూహమా? లేక భవిష్యత్ మున్సిపల్ పాలనలో కీలక స్థానాన్ని దక్కించుకోవడానికి వేసిన బలమైన అడుగా? అన్న చర్చలు కొనసాగుతున్నాయి. బీఆర్ఎస్ -- బీజేపీ సమీకరణం: తాత్కాలికమా? వ్యూహాత్మకమా? సాధారణంగా రాష్ట్ర స్థాయిలో పరస్పర విభేదాలు ఉన్న బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య స్థానిక స్థాయిలో వచ్చిన ఈ సమీకరణం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇది కేవలం వ్యక్తిగత సంబంధాల ఫలితమా? లేక రాబోయే రాజకీయ పరిణామాలకు సంకేతమా? అన్న ప్రశ్నలు ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. స్థానిక రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, మున్సిపల్ స్థాయిలో అధికారం పటిష్ఠం చేసుకోవడం, భవిష్యత్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా బలమైన రాజకీయ మైత్రి వేదిక సిద్ధం చేసుకోవడం వంటి అంశాలు ఈ నిర్ణయాల వెనుక ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మున్సిపల్ మేనేజర్ శ్రీకాంత్, టి పి ఎస్ పావని రావు, తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# మెదక్ మున్సిపల్ పీఠం కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ

## - ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పదవి దక్కించుకున్న కాంగ్రెస్



మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి...మెదక్ మున్సిపల్ ను కాంగ్రెస్ కైవసం చేసుకుంది.

కాంగ్రెస్ అభ్యర్థిని చైర్మన్గా ఎన్నుకున్నారు. సోమవారం మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు జరిగాయి చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న 14 మంది కౌన్సిలర్లతో పాటు బీఎస్పీ 1, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఎక్స్ అఫీషియో ఓటుతో చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ చేజిక్కించుకుంది .ముందుగా 32 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేపట్టారు తర్వాత నిర్వహించిన చైర్మన్ ఎన్నికలకు 24వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కానుగు రాధిక మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా 20వ వార్డు కౌన్సిలర్ మన్సూర్ ప్రతిపాదించారు. వారి ప్రతి పాదనను 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ బలపరిచారు.కాంగ్రెస్ పార్టీ తరఫున 14 మంది కౌన్సిలర్లు ఒక బీఎస్పీ కౌన్సిలర్ ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎమ్మెల్యే రోహిత్ రావు చేతులెత్తి బలపరిచారు. బిజెపి సభ్యులు ఎన్నిక సమయంలో లేకపోవడంతో 30 మంది సభ్యులలో ఎమ్మెల్యే ఓటుతో కలిపి 16 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థికి రావడంతో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందినట్టుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు.బిఆర్ఏస్ పార్టీ తరఫున మూడో వార్డు కౌన్సిలర్ కొట్టాల లలితను ఆ పార్టీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు ప్రతిపాదించారు.బట్టి ఉదయకుమార్ బలపరిచారు వారికి సరిపోయిన అన్నిఓట్లు లేకపోవడంతో ముందుగా 16 ఓట్లు వచ్చిన కానుగు రాధికను మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైనట్లుగా అధికారులు ప్రకటించారు.అనంతరం బి ఆర్ఎస్ కౌన్సిలర్లు సమావేశ మందిరం నుండి బయటకు వెళ్లిపోయారు.కోరం ఉన్నందున వైస్ చైర్మన్ ఎన్నికను ఎన్నికల అధికారులు చేపట్టారు వైస్ చైర్మన్ అభ్యర్థిగా దొంతి నరేష్ గౌడ్ ను అరుణార్థి వెంకటరమణ ప్రతిపాదించారు. తోడుపునూరి శివరామకృష్ణ బలపరిచారు దీంతో వైస్ చైర్మన్ గా దొంతి నరేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .నూతనంగా ఎన్నికైన చైర్మన్ కానుగురాధిక దొంతి నరేష్ గౌడ్ లను ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఘనంగా సత్కరించారు.రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధిని చేసి చూపుతామని ఆయన తెలిపారు.





# నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్‌ను సన్మానం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళీధర్ యాదవ్



నర్సాపూర్ సూర్యా మేజర్ న్యూస్ : నర్సాపూర్ పురపాలక సంఘం న్యూస్ఎన్నికల్లో 13వ వార్డు బిజెపి కౌన్సిలర్ గెలుపొందిన బుచ్చేష్ యాదవ్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నుకోవడంతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రగుళ్ల మురళి యాదవ్ తన నివాసంలో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రమేష్ యాదవ్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు

# రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సనగా గజవాడ లావణ్య నాగరాజు







రామాయంపేట,(మేజర్ న్యూస్) : రామాయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ గా గజవాడ లావణ్య,వైస్ చైర్మన్ గా పోచమ్మల నవనీత లు ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.ప్రిసైడింగ్ అధికారి జయచంద్రారెడ్డి సభ్యుల చే ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం చైర్మెన్ ,వైస్ చైర్మన్ ఎన్నికకు ఓటింగ్ నిర్వహించారు.కాగా పేట లో12 మంది కౌన్సిలర్ స్థానాలకు గాను 8 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ లు గెలుపొందటం తో 1 వ వార్డు సభ్యురాలు గజవాడ లావణ్య చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే వైస్ చైర్మెన్ గా 12 వ వార్డు సభ్యురాలు పోచమ్మల నవనీత ను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన గజవాడ లావణ్య, గుగ్లోత్ రవి, భైరవ స్వప్న పుట్టి సందీప్, గ జవాడ నాగరాజు, దేవుని రంజిత్, దాటి శ్యామల ,నవనీతలతో పాటు బిఆర్ఎస్ నుంచి మద్దెల మాధవి, కో క్కు.ప్రవీణ్ చౌదరి చరిత,బీజేపీ సభ్యులు జంగం పల్లి శంకర్ గౌడ్ లు ఉన్నారు.పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ సభ్యులు భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పట్టణం లోని అన్ని వార్డుల గుండా ఈ ర్యాలీ కొనసాగింది.

# మైనంపల్లి హనుమంతరావు కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి

## మెదక్ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై చంద్రారెడ్డి హర్షం



**జిన్నారం మేజర్ న్యూస్:**
మెదక్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టిస్తూ మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఆయన తనయుడు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‘లను కలిసి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రజలలో మరింత ఆదరణ పెరిగేలా చేశాయని అందుకు నిదర్శనమే ఈ ఫలితాలు అని చంద్రారెడ్డి అన్నారు. వచ్చే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో ఇవే ఫలితాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు రిపీట్ చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ప్రజా పాలన కోరుకుంటున్నారని ఈ ఎన్నికలు నిరూపించాయన్నారు. కాంగ్రెస్‘తోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం డివిజన్ నాయకులు సంపత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణంరాజు, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, మహేందర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన వీణ హరీష్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 21 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వీణ హరీష్ సోమవారం కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీ జీవితంలో మర్చిపోలేనని ఆమె అన్నారు. జగ్గారెడ్డి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో నెరవేరుస్తానని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ వీణ హరీష్ తెలిపారు. తన విజయానికి కృషి చేసిన నిర్మల జగ్గారెడ్డి, తోపాజి అనంత కిషన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు.

## 31 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సతీష్ రెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 31వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ సతీష్ రెడ్డి సోమవారం కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీ జీవితంలో మర్చిపోలేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో నెరవేరుస్తానని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ సతీష్ రెడ్డి తెలిపారు.

## 7 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన వంశీ యాదవ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 7 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వంశీ యాదవ్ సోమవారం కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీ జీవితంలో మర్చిపో లేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకా శాన్ని సద్వినియోగం చేసుకుం టానని ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో నెరవే రుస్తానని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ వంశీ యాదవ్ తెలిపారు.

## 9 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీలత శ్రీశైలం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 9 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ శ్రీలత శ్రీశైలం సోమవారం కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీ జీవితంలో మర్చిపోలేనని ఆమె అన్నారు. జగ్గారెడ్డి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో నెరవేరుస్తానని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ శ్రీలత శ్రీశైలం తెలిపారు. తన విజయానికి కృషి చేసిన నిర్మల జగ్గారెడ్డి కృతజ్ఞతలు తెలియజేసారు.

## 27 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన మంజుల నాగరాజు గౌడ్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 27 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ మంజుల నాగరాజు గౌడ్ సోమవారం కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు. వార్డులో తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు మెచ్చి మళ్లీ తమకు అవకాశం ఇచ్చారని, వచ్చే ఐదేళ్లలో కూడా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో నెరవేరుస్తానని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ మంజుల నాగరాజు గౌడ్ తెలిపారు.

## 7 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన శైలేష్ రెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 10 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వంశీ యాదవ్ సోమవారం కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు. ప్రజలు ఇచ్చిన అఖండ మెజారిటీ జీవితంలో మర్చిపోలేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో నెరవేరుస్తానని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ శైలేష్ రెడ్డి తెలిపారు.

## 29 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీకాంత్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 29 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ శ్రీకాంత్ సోమవారం కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు. వార్డులో తాము చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలు మెచ్చి మళ్లీ తమకు అవకాశం ఇచ్చారని, వచ్చే ఐదేళ్లలో కూడా వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో నెరవేరుస్తానని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ శ్రీకాంత్ తెలిపారు.

## 33 వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసిన రవీందర్ నాయక్

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 33 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ రవీందర్ నాయక్ సోమవారం కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో నెరవేరుస్తానని వార్డు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ రవీందర్ నాయక్ తెలిపారు.

# ప్రజలను మీ కుటుంబంగా భావించండి

**- మీ ఇంటి బాధ్యతలు ఎలా నెరవేరుస్తారో మున్సిపాలిటీ లోని ప్రజలను కుటుంబం లా బావించి పని చేయండి**

**- నా మాట ను విశ్వసించి స్పష్టమైన మెజారిటీతో కాంగ్రెస్ కౌన్సిలర్ లను గెలిపించిన సంగారెడ్డి, సదాశివపేట పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు**

**- టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : మీకు తెలియకుండా తప్పులు జరిగే అవకాశం ఉంది. అలాంటి తప్పులకు ఎలాంటి అవకాశం ఇవ్వకండి ఇళ్ల నిర్మాణం చేసేటప్పుడు మీ పేరు చెప్పి ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే మీకే చెడ్డ పేరు వస్తుంది. ఈ విషయం లో అప్రమత్తంగా ఉండండి త్వరలోనే సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచిన వార్డుకు రూ.8 కోట్లు మంజూరు చేయిస్తాను నాలుగు నెలల్లోగా పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చేలా ఏర్పాట్లు ఓడినా అభ్యర్థులు సైతం నా దృష్టిలో ఆ వార్డులకు అనధికార కౌన్సిలర్ లే కాంగ్రెస్ అభ్యర్థులు గెలవని వార్డుల్లో ప్రతీ అభివృద్ధి పని వారి కనుసన్నులలోనే జరుగుతుంది . ప్రతీ ఎన్నికల్లో సంగారెడ్డి పట్టణ ప్రజలు నాకు అండగా నిలిచారు. నా మాటను సంగారెడ్డి, సదాశివపేట ప్రజలు విశ్వసించారు జగ్గారెడ్డి ని కలిసిన సంగారెడ్డి మున్సిపాలిటీ నూతన కౌన్సిలర్స్ .... రామ్ మందిర్ ఇంట్లో నూతన కాంగ్రెస్ కౌన్సిలర్ల తో సమావేశం అయిన జగ్గారెడ్డి .... సంగారెడ్డి టౌన్ లో 38 వార్డుల ప్రజలతో గంజ్ మైదాన్ లో 10 వేల మందితో సభ నిర్వహించాం. అందులో ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించు కొం డి, మీరు గెలిపించుకున్న వార్డులో 8 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తానని చెప్పడం జరిగింది. 38 వార్డులకు 22 వార్డుల్లో గెలిపించారు. ఆ వార్డు ప్రజలకు నేను నిర్మల కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నా మాట నిలబెట్టు కుంటాను 22 కు మరో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కలిసి వచ్చారు. మొత్తం 24 మంది అయ్యారు. నా మాట ను విశ్వసించి సంగారెడ్డి ప్రజలు గెలిపించారు, సంగారెడ్డి , సదాశివపేట లో క్లియర్ మెజారిటీ ఇచ్చారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కి, ఇంచారి మంత్రి వివేక్ కి ధన్యవాములు.... సదాశివపేట లో సైతం 26 మంది గెలిపించాలని సభ నిర్వహించాం. అక్కడ 16 మంది నీ గెలిపించారు. సదాశివపేట ప్రజలకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లా డి. అక్కడ కూడా నేను ఇచ్చిన హామీ మేరకు నిధులు తీసుకువస్తాను.... ఈ రెండు మున్సిపాలిటీ ల విజయం లో కీలక పాత్ర పోషించిన నియోజకవర్గ కన్వీనర్ ఆంజనేయులు, టీ పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రభు గౌడ్, బొంగుల రవి, షఫీ హఫీజ్ లతో పాటు ఇంచార్జి లుగా వ్యవహరించిన అందరికీ నా ధన్యవాదాలు. ఓడిపోయిన వార్డుల్లో ఆ ప్రాంత ప్రజలే అర్థం చేసుకోవాలి కాంగ్రెస్ గెలిచిన వార్డులో 8 కోట్ల తో అభివృద్ధి చేస్తానని పదే పదే చెప్పిన మీరు కాంగ్రెస్ ఆభ్యర్తులను గెలిపించాలేదు. ఆ వార్డుల అభివృద్ధి అనేది నా బాధ్యత కాదు ఇందులో నా తప్పిదం లేదు ఓడిపోయిన వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల లే అనధికారికంగా నాకు కౌన్సిలర్ లు . ప్రతీ స్పెషల్ ఫండ్ కేటాయింపు లో ఓడిన కౌన్సిలర్ అభ్యర్థులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. చైర్మెన్, వైస్ చైర్మన్ లు మీ అందరికీ జవాబుదారీగా ఉంటారు. నేను చాలా సంవత్సరాల తర్వాత ఈ మున్సిపల్ ఎన్నికల ల్లో క్రియాశీలకంగా పనిచేశాను. కౌన్సిలర్ లు, పాలకమండలి ఒక కుటుంబం మాదిరిగా ప్రజల అవసరాలు తీర్చాలి... ఉదయం 11 గంటల కల్లా మున్సిపల్ కార్యాలయం లో బందుబాటులో ఉండాలి. ప్రజలకు సేవ చేయాలి.... హామీ ఇచ్చిన మేరకు ప్లాట్లు ఇస్తాను. ఇంకో నాలుగు నెలల సమయం పడుతుంది.... ఇంకో రెండు నెలలో సీఎం రేవంత్ రెడ్డ ని సంగారెడ్డి కి తీసుకువచ్చి, సంగారెడ్డి , సదాశివపేట అభ్యర్థులతో మీటింగ్ చేపిస్తాను... కావాల్సిన నిధులు మంజూరు చేయిస్తాను గతం లో కొంతమంది కౌన్సిలర్ లు కొన్ని తప్పిదాలు చేశారు. చెడ్డ పేరు తెచ్చుకున్నారు. కొత్త గా ఇల్లు నిర్మించేవా రి పై మున్సిపల్ సిబ్బంది వేధింపులను కట్టడి చేయాలి. మీ కుటు బాలపై ఎలాగైతే శ్రద్ద పెడతారో.. అలాగే మీ మీ వార్డుల పై దృష్టి పెట్టండి. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ లను గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు బహుమతి గా ఇచ్చాం. ఇక ఈ మున్సిపాలిటీ లను అభివృద్ధి చేసే బాధ్యత ముఖ్యమంత్రి ది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వచ్చిన ఉచిత బస్సు, ఉచిత గృహ విద్యుత్, సన్న బియ్యం లాంటి పథకాల ప్రభావం ఈ మున్సిపల్ ఎన్నిక ల్లో అభ్యర్థుల విజయానికి దోహద పడింది. సింగిల్ మెజారిటీ తో మీరు రెండు మున్సిపాల్టీ లను కట్టబెట్టినందుకు మరొకసారి సంగారెడ్డి, సదాశివపేట ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన సందర్భంగా సంతోషాన్ని వక్తపరచిన పులిమామిడి రాజు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని సాధారణ ఎన్నికలు 2026లో జరిగిన ఎన్నికల యుద్ధంలో కాంగ్రెస్ పార్టీ భారీ విజయ ఢంకా మోగించిన సందర్భంగా తన హర్షాన్ని వ్యక్త పరచిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారి ఆదేశానుసారంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశారని, కాంగ్రెస్ పార్టీ గతంలో ఇచ్చిన హామీలను ప్రజలకు నెరవేరుస్తుందని, అందుకోసమే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టంకట్టారని ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు అన్నారు. సదాశివపేట పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరి రోజున 26 వార్డులకు సంబంధించిన ఓటరు మహాషయులతో కలిసి మన జగ్గన్న గారు పెట్టిన భారీ బహిరంగ సభ విజయవంతం ఐయ్యిందని అన్నారు. ఇట్టి సభలో మన జగ్గన్న గారు ప్రజలకు ఇచ్చిన హామీలవల్ల కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు ఎక్కువ మంది ఓటు వేసి ఆశీర్వదించారని, అందువల్లనే కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి మరియు సదాశివపేట పట్టణాలలో రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకుందని అన్నారు. ఈ క్రెడిట్ మన జగ్గన్నకే దక్కుతుందన్నారు. జగ్గారెడ్డి గారు ప్రకటించిన మాదిరిగానే మునిపల్లి అంజమ్మ సత్యనారాయణల కు చైర్మన్ పదవి, రేణుక చిరంజీవిలకు వైస్ చైర్మన్ పదవులను ఇప్పించ్చి మాట తప్పని జగ్గారెడ్డిగా ఆయన మాట నిలబెట్టుకున్నారని పులిమామిడి రాజు పత్రికా ముఖంగా తన సంతోషాన్ని వక్తపరిచారు. ఇట్టి కార్యక్రమంలో సీడీసీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల అధక్షులు చాట్ల సిద్దన్న, చెర్యాల అంజన్న, కంది కృష్ణ, బింబాధర్ చారీ, బక్కప్ప, ఒగ్గు శ్రీనివాస్, బల్ రామ్ శ్రీనివాస్, నల్ల శంకర్, చాపల హన్మంతు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ గా ప్రమాణస్వీకారం చేసిన 11వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ పొన్న దశరథ్ రెడ్డి



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన11 వ వార్డు కౌన్సిలర్ పొన్న దశరథ్ రెడ్డి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రజలు అందించిన అపూర్వ విజయం మర్చిపోలేనిదని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటాను అన్నారు.

## బీఆర్ఎస్‌దే జిన్నారం మున్సిపల్ చైర్మన్ పీఠం

**- వైస్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకున్న బిజెపి**

**- సంపూర్ణ మద్దతుతో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక**



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మున్సిపల్ పీఠాన్ని బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాల్లో ఆదిత్యాన్ని ప్రదర్శించి చైర్మన్ స్థానాన్ని కాపాడుకుంది. ఈ మేరకు సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అఖిలేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారం చేసి వెళ్లిపోయారు. అనంతరం బిఆర్ఎస్,బిజెపి కి చెందిన కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించారు. కాగా చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన నకిర్తి జనార్ధన్ కు సంబంధించి ఒకే ఒక్క నామినేషన్ రావడంతో అధికారులు ఎన్నిక నిర్వహించారు. టిఆర్ఎస్ కౌన్సిలర్ ఎలిమెల ప్రభాకర్ రెడ్డి జనార్దన్ పేరును ప్రతిపాదించగా మరో బిఆర్ఎస్ కౌన్సిలర్ వర్పుల పావని బలపరచడంతో చైర్మన్ ఎన్నికను అధికారులు ఏకగ్రీవంగా ప్రకటించారు. అదేవిధంగా వైస్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి బిజెపి అభ్యర్థి వంగేటి ప్రతాప్ రెడ్డి పేరు పై ఒకే ఒక్క నామినేషన్ వచ్చిందని అధికారులు తెలుపగా ప్రతాప్ రెడ్డి పేరును బిజెపి కౌన్సిలర్ కుమారస్వామి ప్రతిపాదించగా బిఆర్ఎస్ కౌన్సిలర్ మహేష్ యాదవ్ బలపరచడంతో వైస్ చైర్మన్ గా ప్రతాప్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైందని అధికారులు ప్రకటించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ల తో అధికారులు ప్రమాణ స్వీకార తంతును పూర్తి చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ 14 మంది మద్దతుతో మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవడం విశేషం. జిన్నారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్.తిరుపతి చైర్మన్, వైస్ చైర్మన్ లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ చైర్మన్ జనార్ధన్ పార్టీ శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి పార్టీని విజయపథంలో నడిపించిన కార్యకర్తలకు, నాయకులకు, ఓటర్లకు మున్సిపల్ ఇంచార్జ్ పాల సాయిరాం కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయా పార్టీల చైర్మన్ లు పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. డీజే పాటలు జై తెలంగాణ నినాదాలు టపాకాయల శబ్దాలతో జిన్నారం పట్టణం దద్దరిల్లిపోయింది. కార్యక్రమంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఐదు మున్సిపాలిటీల గెలుపు కేసీఆర్ కు గిఫ్ట్

- కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బీఆర్ఎస్ కే పట్టం
- హామీలలో కాంగ్రెస్ విఫలం
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్
- పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి




**రామచంద్రాపురం: మేజర్ న్యూస్**

పటాన్ చెరు నియోజకవర్గంలోని ఐదు మునిసిపాలిటీల గెలుపును బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు గిఫ్ట్ గా ఇచ్చామని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డిలు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు బీఆర్ఎస్ కే పట్టం కట్టారని స్పష్టం చేశారు. సోమవారం రామచంద్రాపురం పట్టణం బీరంగూడ కమాన్ వద్ద ఆదర్శ్ రెడ్డి నివాసంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ మంత్రి హరీష్ రావు సలహా సూచనలతో ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఐదు మున్సిపాలిటీల ఇంచార్జిల కృషితో ఐదు మున్సిపాలిటీలకు బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్లు ఎన్నికవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం 420 హామీలు గుప్పించి ఇప్పటికీ ఏ వాగ్దానం నెరవేర్చలేదని విమర్శించారు. అధికార దుర్వినియోగానికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగిందని అన్నారు. బీఆర్ఎస్ తరఫున కౌన్సిలర్ గా గెలిచిన కౌన్సిలర్లను కౌంటింగ్ కేంద్రాల నుంచి కిడ్నాప్ చేయటం ఎంత వరకు సమంజసం అన్నారు. ఇప్పుడు జరుగుతున్న అవినీతికి, గతంలో జరిగిన అభివృద్ధికి మధ్య జరిగిన పోరులో అభివృద్ధి విజయం సాధించిందని చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీలకు రావాల్సిన నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తాం అన్నారు. పోలీస్, అధికార విభాగం ప్రభుత్వానికి కట్టుబానిసగా పనిచేస్తుందని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులపై దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి విలువైన భూములపై ముఖ్యమంత్రి, ఆయన అనుచరులకు కన్ను పడిందని ఆరోపించారు. అవినీతికి తెరలేపింది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసిలు గడీల శ్రీకాంత్ గౌడ్, కొలన్ బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు పట్నం మాణిక్యం, గోసుల శ్రీనివాస్, తొంట అంజయ్య యాదవ్, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మేరాజ్ ఖాన్, మాణిక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ గా అశోక్, వై చైర్మన్ గా అబ్దుల్ హన్నాన్

**కోహిర్ మేజర్ న్యూస్ :**



మున్సిపల్ ఎన్నికల్లో కోహిర్ పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి జై కొట్టారు. సోమవారం ఉదయం మున్సిపల్ చైర్మన్, వై చైర్మన్ లను ఎన్నుకున్నారు. కోహిర్ మున్సిపల్ చైర్మన్ గా మ్యాతరి అశోక్, వై చైర్మన్ గా అబ్దుల్ హన్నాన్ జావేద్ లను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక అనంతరం వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు కోహిర్ పట్టణ ప్రజలు సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై, యువతకు స్ఫూర్తిగా నిలిచి కోహిర్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, పెద్దలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అబ్దుల్ బాబా ఫసియద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషీర్, పార్టీ సీనియర్ నాయకులు మల్లన్న పాటిల్, ప్రసాద్ రెడ్డి, చింతల్ గట్టు సర్పంచ్ లు విద్యా సాగర్, మనియార్ పల్లి సర్పంచ్ రాజు కుమార్, మహ్మద్ అశ్రఫ్, అబ్దుల్ మతిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకారం చేసిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్లు......









జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ లు సోమవారం రోజున బాధ్యతలను స్వీకరించి, ప్రమాణ స్వీకారం చేశారు. చేర్యాల మున్సిపాలిటీ.... చైర్పర్సన్ : అరుణ ముత్యాల (బిఆర్ఎస్) వైస్ చైర్పర్సన్ : మేడిశెట్టి ఉమా (బిఆర్ఎస్) దుబ్బాక మున్సిపాలిటీ.... చైర్పర్సన్ : శ్రీరామ్ సంగీత (బిఆర్ఎస్) వైస్ చైర్పర్సన్ : ఆశ సులోచన (బిఆర్ఎస్) గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ...... చైర్పర్సన్: గంగిశెట్టి చందన (బిఆర్ఎస్) వైస్ చైర్పర్సన్ : కళ్యాణ్ కార్ పద్మాబాయి (బిఆర్ఎస్) హుస్నాబాద్ మున్సిపాలిటీ..... ఖ చైర్పర్సన్: దండి లక్ష్మి (కాంగ్రెస్) వైస్ చైర్పర్సన్ : పద్మ చిత్తారి (కాంగ్రెస్) జిల్లాలో నాలుగు మున్సిపాల్టీలలో మూడు బి ఆర్ ఎస్, ఒక్కటి కాంగ్రెస్ కైవసం చేసుకొని చైర్మన్ బాధ్యతలను స్వీకరించారు.

# ప్రమాదం పొంచి ఉన్న పట్టించుకోని అధికారులు.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**



మద్దూరు మండలంలోని వల్లంపట్ల గ్రామంలో నారదాసు సిద్ధి లింగం వ్యవసాయ బావి వద్ద పొలంలో నేలకు తాకే విధంగా విద్యుత్ వైర్లు వేలాడుతూ ప్రమాదకరంగా మారిన విద్యుత్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని సదరు రైతు వాపోయారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు సమాచారం అందించిన ఇప్పటివరకు సమస్యను పరిష్కరించకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా విద్యుత్ అధికారులు వ్యవహరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలంలో వ్యవసాయ పనులు చేసుకోవాలంటే ప్రమాదపుటంచున వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. ప్రమాదాలు జరిగితే తప్ప అధికారులకు సమస్యలు పట్టవా అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని రైతుల కోరుతున్నారు.



# గడ్డపోతారం మున్సిపల్ పీఠం బిఆర్ఎస్ సొంతం

**గెలిచిన అభ్యర్థులతో అధికారుల ప్రమాణస్వీకారం**

**చైర్ పర్సన్ గా గద్దె సుష్మా గణేష్, వైస్ చైర్మన్ గా మహేందర్ గౌడ్ ఎన్నిక**



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్మన్ ఎన్నిక సోమవారం నిర్వహించారు.ఎన్నికల అధికారి స్వప్న ఆధ్వర్యంలో ప్రక్రియను పూర్తి చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా గద్దె సుష్మా గణేష్ ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్ గా మహేందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికకు సంబంధించి సంపూర్ణం మద్దతు ఉండడంతో అధికారులు చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించి కౌన్సిలర్లతో ప్రమాణస్వీకారాన్ని ప్రక్రియను పూర్తి చేశారు.ఎన్నికైన పాలకవర్గ సభ్యులను మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నూతన కౌన్సిలర్లు, ఎన్నికల అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.